షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
16-1004, ... నెల్లూరు - 524 001.
ఫోన్ : 0861 - 2340032

స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 30 25-7-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




# చంద్రబాబుకు ఎదురుదెబ్బ!

కేంద్ర ప్రభుత్వ విశ్వాస పరీక్షలో ఒకరికి ఇద్దరు తెలుగుదేశం సభ్యులు పార్టీ ఆదేశాన్ని ధిక్కరించడం తెలుగుదేశం పార్టీని తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచెత్తింది. దేశ రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్న సమయంలో, తన పక్కనే వున్న వారు తనను చావు దెబ్బ తీయడం చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నారు. కలలో కూడా వూహించని ఎదురు దెబ్బ ఇది. నాగర్‌కర్నూల్ లోక్‌సభ సభ్యుడు మందా జగన్నాథం తెలుగుదేశం పార్టీలో సీనియర్ క్రింద లెక్క. ఆయన కంటే ముందే పార్టీలో చేరిన వారు ఎంతో మంది వున్నా, పొలిట్ బ్యూరో సభ్యత్వం ఇచ్చి గౌరవించాడు చంద్రబాబు. కేంద్ర రాజకీయాలలో ఎర్రం నాయుడు తర్వాత మందా జగన్నాథం మీదనే అధికంగా అధారపడడం చంద్రబాబుకు అలవాటు. చిత్తూరు లోక్‌సభ సభ్యుడు ఆదికేశవులు నాయుడు పరిస్థితి కూడా అంతే. మాజీ ప్రధాని పివికి సన్నిహితుడన్న కినుకతో సోనియా గాంధీ, ఆదికేశవులను ఛీత్కరించినప్పుడు, దగ్గరకు తీసి, ఎమ్పీగా నిలబెట్టి, తన స్వంత జిల్లా అయిన చిత్తూరులో ఎనలేని ప్రాధాన్యత ఇచ్చాడు. తనతో ఇంత సన్నిహితంగా మెలగుతున్న వీరిద్దరూ తన కాళ్ల క్రింద గోతులు తవ్వడం ఒక పిడుగు పాటు అయితే, తన పార్టీని ముక్క చెక్కలు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ చేస్తున్న ప్రయత్నాలు నిలువరించలేని నిస్సహాయ స్థితికి చేరుకున్నాడన్న ప్రచారం చంద్రబాబును మరింత క్రుంగ దీస్తున్నది.

**విశ్వాస పరీక్షలో పార్టీ ఎమ్పీలు ప్లేటు ఫిరాయించడానికే పరిమితంగాక పది మంది ఎమ్మెల్యేలు పార్టీ వీడి వచ్చేలా సిఎం వ్యూహం రచించడంతో టిడిపిలో నైరాశ్యం నెలకొంది.**

మందా జగన్నాథం విశ్వాస పరీక్షకు పది పదిహేను రోజుల క్రితం నుంచే కాంగ్రెస్‌వాదులతో బేరాలు మొదలు పెట్టాడు. సీనియర్ నేతలైన నేదురుమల్లి జనార్దనరెడ్డి, జైపాల్‌రెడ్డిలతో తన పార్టీ ఫిరాయింపు ఉద్దేశాన్ని వ్యక్తం చేశాడు. ఆయన కోరికలు భారీగా వుండడంతో, వారిద్దరూ కల్పి ఆయన్ను ముఖ్యమంత్రికి అప్ప చెప్పారు. కోరితే, కొండ మీద కోతినైనా తెచ్చి ఇవ్వగల శక్తి వైఎస్‌కు వుంది కదా? పదిహేను కోట్ల వరకు సొమ్ము, రేపటి ఎన్నికలలో నాగర్‌కర్నూల్ నియోజక వర్గానికి కాంగ్రెస్ టిక్కెట్, హైదరాబాద్ నగరంలో కోట్లు ఖరీదు చేసే భూ వివాద పరిష్కారం జగన్నాథం కోరికల చిట్టాలో వున్నాయని తెలుస్తున్నది. ఆదికేశవులు విషయంలో ఆయన కుమారుడి పైన వున్న చిత్తూరు ఎమ్మెల్యే సి.కె.బాబుపై హత్యా ప్రయత్నం కేసు; పివి హయాం నాటి జెఎంఎం ఎమ్పీల ముడుపులపై సిబిఐ విచారణ, ఇన్‌కం టాక్స్ గొడవలు వంటివి వున్నాయి. జగన్నాథాన్ని డబ్బుతో ప్రలోభపెట్టి లొంగ దీసుకొంటే, ఆదికేశవులను కేసులతో బయపెట్టి పాదాక్రాంతం చేసుకున్నాడు ముఖ్యమంత్రి. ఆదికేశవులు ఓటింగ్‌కు ఒకరోజు ముందుగానే చంద్రబాబుకు తన పరిస్థితి చెప్పి, కళ్లనీళ్లు పెట్టుకున్నాడు. జగన్నాథం విషయం కూడా కొంత మేర బయటకు పొక్కినా, చంద్రబాబు దాన్ని నమ్మలేదు. పైపెచ్చు ఓటింగ్ సమయం వరకు జగన్నాథం కూడా చంద్రబాబు పక్కనే తిరిగాడు. ఓటు వేయగానే లోక్‌సభలో నేదురుమల్లి జనార్దనరెడ్డి పక్కన వచ్చి కూర్చొన్నాడు.

తొరవ 14వ పేజీలో



# నెల్లూరు ముచ్చట్లు

## కాంగ్రెస్ సంబరాలు

కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గడంతో 22తేది రాత్రి నెల్లూరులో కాంగ్రెస్ పార్టీ అభిమానులు బాణసంచా కాల్చి సంబరం చేసుకొన్నారు. ఏసి సెంటర్‌లో ఆనం వర్గీయులు, పొగతోట సెంటర్‌లో మేయర్ పులిమి శైలజ దగ్గరుండి టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచారు. కావలిలో వుండిన ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ తన నేతృత్వంలో పెద్ద ప్రదర్శనే నిర్వహించారు.

## ధైర్యం చేసిన నాగలక్ష్మి

నెల్లూరులో సిటీబస్సులు, బస్టాపులు, వీధికూడళ్లలో ఆకతాయిల వేధింపులను మహిళలు భరించక తప్పడం లేదు. బయటకు చెప్పుకొంటే లేని పోని సమస్యలని విద్యార్థినులు, మహిళలు మనసులోనే కృంగిపోయేవారు. నగరంలోని భక్తవత్సలనగర్‌వాసైన యువ న్యాయవాది నాగలక్ష్మి అందరిలా వుండక తనను నిత్యం వేధిస్తున్న కోమిట్ల బస్సు సర్వీసు డ్రైవర్ షరీఫ్‌కు చెప్పుదెబ్బ రుచి చూపించడంతోపాటు పోలీసులకు పట్టించింది. నాగలక్ష్మి బస్సు ఎక్కగానే వికార సాహిత్యం గల పాటల క్యాసెట్ పెట్టేవాడు షరీఫ్. నోటికొచ్చినట్లు మాట్లాడేవాడు. 22 తేది ఇదే విధంగా ప్రవర్తించిన షరీఫ్‌ను పోలీసులకు కావాల్సిన ఆధారాలతో సహా నాగలక్ష్మి పట్టించింది.

ఆకతాయిల పనిపట్టను సాక్ష్యాలు, ఆధారాలంటే ఎలా ఎస్పీ గారు? మీ ఎస్‌ఐలను ఎప్పుడు డబ్బుకోసమే కాకుండా జనం కోసం కూడా పని చేయమనండి సార్!


**బంగారం స్పెషల్ ఆఫర్**

BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
నవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.

**గోల్డ్ ప్యాలెస్**

హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611


## దొంగతనాలు అగడం లేదు!

కాకి అరుస్తూనే వుంది... కరవాడు ఎండుతునే వుందన్న సామెత నెల్లూరు క్రైం పోలీసులకు అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. నగరంలో దొంగల పనిపట్టమని ప్రతి క్రైం మీటింగ్‌లో ఎస్పీ మొత్తుకొంటున్నా క్రైం పోలీసులకు తలకెక్కడం లేదు. 22తేది రెండవ నగర పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీసాయి నగర్‌కు చెందిన లక్ష్మీకాంతమ్మ తన భర్తతో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకుకు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు తాము పోలీసులమని ఆ దంపతులను పరిచయం చేసుకొన్నారు. ఒంటిపై అన్ని నగలు వేసుకోవడం తగదని చెప్పి వాటి తీయమన్నారు. అమాయకులైన వారు వీటిని తీసి ఇవ్వగా ఓ కవర్‌లో తిరిగి పెట్టి ఇచ్చినట్లు నటించారు. కవర్‌ను బ్యాంకుకు వెళ్లి చూస్తే ఏముంది? రాళ్లు... దీంతో ఆ దంపతులు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్‌కు పరుగెత్తారు.

21తేది రాత్రి ముత్యాలపాళెంలో నివాసముంటున్న బ్యాంకు వుద్యోగి గోపాలకృష్ణయ్య ఇంట్లో దొంగలు పడ్డారు. ఐదు సవర్ల నగలు, కంప్యూటర్, కెమెరా, వెండి వస్తువులు పట్టుకెళ్లారు. ఇంట్లో మనుషులెవరూ లేకుండా చూసి ఈ దొంగతనం చేశారు. నగరంలో దొంగతనాలకు అడ్డుకట్ట వేయను ఎస్పీ ఇక ఆలస్యం చేయక ఒక ప్రణాళిక రూపొందించక తప్పదు.

## ట్రాన్స్‌కో లీలలు

జనాన్ని స్మూత్‌గా ఇబ్బంది పెట్టే ప్రభుత్వ శాఖల్లో ట్రాన్స్‌కో ఒకటి. నెల్లూరు శివారు ప్రాంతం చంద్రబాబు నగర్ ఎ బ్లాక్ వాసులు విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసి వేచి వుండగా, కనెక్షన్లు ఇవ్వకుండానే బిల్లులివ్వడం వారిని ఆశ్చర్యపర్చింది. ట్రాన్స్‌కో అధికారులు మాత్రం చిన్న పొరపాటేనని సర్దుకోమంటున్నారు.

## గోపాలరెడ్డి శత జయంతి సభ

ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ స్వర్గీయ బెజవాడ గోపాలరెడ్డి శత జయంతి ఉత్సవాలను ఆగష్టు 6 తేది నెల్లూరు టౌన్‌హాల్‌లో జరుపనున్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర గవర్నర్ ఎన్‌డి తివారి, ఎమ్మీలు నేదురుమల్లి జనార్ధన రెడ్డి, ముప్పవరపు వెంకయ్యానాయుడు విచ్చేస్తారు. కృష్ణాజిల్లా నుంచి బయలుదేరిన రచయితల చైతన్యయాత్ర 6వ తేదీ నెల్లూరు చేరుకొంటుందని రచయితల చైతన్య యాత్ర కార్యనిర్వాహక సభ్యులు శనగవరపు బాలసుబ్రహ్మణ్యం చెప్పారు.

## శేషయ్య నాయుడుకు సన్మానం

నెల్లూరు జిల్లా టాక్స్‌బార్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఆర్వీ శేషయ్యనాయుడిని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత టాక్స్‌బార్ అసోసియేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనిల్ ఆర్ దేవా సన్మానించారు. టాక్స్ ప్రాక్టీషనర్‌గా సుదీర్ఘ అనుభవం, అసోసియేషన్‌కు వివిధ స్థాయిలలో సేవలందించడం, విద్య, వైద్య, సాంస్కృతిక, సాంఘిక రంగాలలో అందించిన సేవలకుగాను ఈ సన్మానం చేశారు.

## జడ్పీఛైర్మన్ విజయోత్సవం

జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 23తేది జడ్పీ ఆవరణలో విజయోత్సవ సభ జరిగింది. జడ్పీటీసీల సంఘం, పంచాయితీరాజ్ వుద్యోగుల సంఘాల నాయకులు ఈ సభకు హాజరై జడ్పీఛైర్మన్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. గడచిన రెండేళ్లలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి పనులు జరిగాయని సభికులు మాట్లాడగా ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి పులకించి పోయారు. ఆయన మాట్లాడుతూ తాను ఛైర్మన్‌గా వున్నంతకాలం ప్రస్తుతం చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. జడ్పీ సిఇఓ వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఛైర్మన్ టిపిఎస్ రాజ, ఎమ్పీడిఓల అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి, పంచాయితీరాజ్ వుద్యోగుల సంఘం నాయకుడు జాలిరెడ్డి, పలువురు జడ్పీటీసిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంస్మృతి



మా అమ్మ
**తూమాటి రమణమ్మ**
జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్
స్వర్గీయ తూమాటి ...గారి భార్య
30.7.92
వనమాలి, ఉష, పేశల
మరియు
కుటుంబ సభ్యులు



# బీదరవిచంద్రకు పదవి బిసిలకు పెద్ద గుర్తింపు!

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా బీద రవిచంద్రను నియమించాడు చంద్రబాబు నాయుడు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బెజవాడ పాపిరెడ్డిల తర్వాత తెలుగుదేశం పార్టీలో ఒక నెల్లూరు జిల్లా రాజకీయవాదికి కీలక స్థానం లభించడం ఇదే ప్రథమం. నెల్లూరు జిల్లాలో ఒక బిసి నాయకుడికి ఈ మాత్రం గుర్తింపు లభించడం కూడా ఇదే మొదలు. బీద రవిచంద్ర, ఆయన సోదరుడు బీద మస్తాన్ రావు పుష్కర కాలం పైచిలుకు తెలుగుదేశం పార్టీని కనిపెట్టుకుని వున్నారు. అల్లూరు నియోజక వర్గంలో వారి పాత్ర, ప్రాధాన్యత తిరుగులేనివి. అక్కడ తెలుగుదేశం పార్టీ బ్రతికేదే వారి చలువ వల్ల అన్నది నిజం. గతంలో ఆదాల ప్రభాకరరెడ్డి ఇక్కడ నుంచి తెలుగుదేశం ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు బీదా సోదరులు బాగా వెలుగులోకి వచ్చారు. అంతకు క్రితం కూడా వారికి రాజకీయ ప్రమేయం వున్నా, అది ఇస్కపల్లి గ్రామాలకు, అల్లూరు మండలానికి మాత్రమే పరిమితమై వుండేది. ప్రభాకరరెడ్డి పార్టీ వదలి పెట్టి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తర్వాత ఆ నియోజకవర్గానికి వారే పెద్ద దిక్కయ్యారు. ఎంత ఎదిగినా, ఇసుమంత అహంభావం, అతిశయం, దర్పం కన్పించకుండా వినయంతో వ్యవహరించడం బీదా సోదరుల ప్రత్యేకత. నిజానికి ఈ పది పన్నెండేళ్లలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ కోసం వారు పెట్టినంత ఖర్చు మరెవరూ పెట్టి వుండరు. కోట్లాది రూపాయలు క్రుమ్మరించారు. ఎక్కడ ఏ కార్యక్రమం వున్నా భారం బీదా సోదరులదే.

తనకప్పచెప్పిన బాధ్యతకు అన్ని విధాలా అర్హుడు బీద రవిచంద్ర. రాజకీయాలలో నీతి నిజాయితీలకు, నిలకడకు, నమ్ముకున్న పార్టీ పట్ల విశ్వాసానికి, నేతల పట్ల విధేయతకు, ప్రజలకు అందుబాటులో వుండే తత్వానికి, పదిమందికి సహాయం చేయాలనే గుణానికి ప్రతీక అన్పించుకున్న వాడు రవిచంద్ర. చిన్న తనంలోనే పెద్ద పేరు సంపాదించుకున్న వాడు. రాజకీయాలలో యువజన నాయకులుగా చలామణి అయ్యే కుర్రకారు ఎటువంటి పోకడలు అవలంభిస్తున్నారో మనకంతా తెలుసు. ఖద్దరు చొక్కా తొడుక్కోవడమే ఆలస్యం, ఎక్కడ ఏ కాంట్రాక్ట్ పని దొరుకుతుందా, ఏ ఇంజనీరును బెదిరిస్తే డబ్బొస్తాదా, ఏ నేతకు జిందాబాద్ కొడితే పదవులొస్తాయా అన్న ఆలోచన తప్ప వేరొకటి కన్పించదు యువ రాజకీయ వాదులలో. రవిచంద్ర ఆ పోకడకు భిన్నమైన వాడు. అందువల్లనే ఆయనకింత గుర్తింపు.

నెల్లూరు జిల్లా రాజకీయాలలో గతంలో చాలా మంది బిసి నేతలు వెలుగులోకి రావడానికి ప్రయత్నించారు. పొన్నబోయిన చెంచురామయ్యను ఉదయగిరిలో ఎమ్మెల్యేగా గెలిపించాడు స్వర్గీయ ఎసి. పొదలకూరులో అంకయ్యగౌడ్ ఒక వెలుగు వెలిగాడు. నాయుడుపేటలో పదలవాడ కృష్ణమూర్తి ఒక దశలో జిల్లా నేత స్థాయికి ఎదిగాడు. కానీ ఏందువల్లనో ఒక్కరు కూడా తమకొచ్చిన అవకాశాలను నిలబెట్టుకోలేక పోయారు. దానితో నెల్లూరు జిల్లాలో వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి రాజకీయ మనుగడ లేదన్న అభిప్రాయం బలపడి పోయింది. ఆ అంచనా నిజం కాదని నిరూపించే అవకాశం ఇప్పుడు బీద రవిచంద్రకు వచ్చింది. ఇక నుంది ఆయన వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి పనీ ఆ బాధ్యతను నెరవేర్చేదిగా వుండేట్లు చూసుకోగల్గితే, రవిచంద్రకు మంచి భవిష్యత్తు వుంటుంది. వుండాలని మా ఆకాంక్ష.



శ్రీమతి యేటూరు శ్రీదేవమ్మ గారు

## ఉత్తరక్రియలు

మా తల్లి గారైన శ్రీమతి యేటూరు శ్రీదేవమ్మ గారు
15-07-2008 తేదిన స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి చేకూరాలని ఆశిస్తూ...

**పెద్దకర్మ**

31-07-2008 తేదిన గురువారం బుచ్చిరెడ్డిపాళెం మండలం,
రేబాల గ్రామంలోని మా స్వగృహము నందు జరుగునని తెలియజేయడమైనది.

కుమారుడు - కోడలు
యేటూరు శివరామకృష్ణారెడ్డి - శశికళ

బుర్లా శార్వాణి - వెంకటసుబ్బారెడ్డి

మనుమరాలు
మన్నెమేల పవిత్ర

మనుమడు
మన్నెమేల వినయ్‌కుమార్‌రెడ్డి.

మట్లి పవన్ కుమార్‌రెడ్డి



శ్రీ దామవరపు రఘునాథరెడ్డి గారు
పొట్టెంపాడు

## ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి, మాకు ఉన్నతస్థాయిని కల్పించి
మార్గదర్శకునిగా నిలిచిన మహోన్నత వ్యక్తి

### శ్రీ దామవరపు రఘునాథరెడ్డి గారు

తేది 18.07.2008 శుక్రవారం పరమపదించినారు.
వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

**ఉత్తరక్రియలు**

నిలుపు : తేది 29.07.08 మంగళవారం రాత్రి
పెద్దకర్మ : తేది 30.07.08 బుధవారం ఉదయం 10.00గం॥లకు
నెల్లూరు, మాగుంట లేఅవుట్, వైభవ్ అపార్ట్‌మెంట్స్‌లోని
మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్య: దామవరపు శకుంతల
కుమారుడు - కోడలు : దామవరపు హనుమాన్‌రెడ్డి - ఐశ్వర్యలక్ష్మి
కుమార్తె - అల్లుడు : పొన్నవోలు ఆమిషి - కిషోర్‌కుమార్‌రెడ్డి,
(USA)

# తెలివిమీరిన గ్రానైట్ లారీలు

ప్రకాశం జిల్లా చీమకుర్తి, మార్కాపురం నుంచి ప్రతినిత్యం గ్రానైట్ లోడుతో లారీలు మద్రాసు వెళ్తుంటాయి. తడ చెక్‌పోస్టు మీదుగా వెళ్లాల్సిన లారీలు చెక్‌పోస్టు అధికారుల కన్నుగప్పి వెళ్తుండడంతో ప్రభుత్వానికి రావాల్సిన పన్ను రావడం లేదు. ఈ

**దొంగదారిన చెక్కేసి వెళ్తున్నాయి.**

పన్ను ఎగ్గొట్టేందుకు లారీ యాజమాన్యాలు కొత్త రకం ఎత్తులు వేస్తున్నాయి. అధిక లోడ్‌తో వెళ్లే ఈ లారీలు పగలంతా ప్రయాణించకుండా జాతీయ రహదారి ప్రక్కన నిలిచివుండి, సాయంత్రం వేళల్లో తడ చెక్‌పోస్టు మీదుగా వెళ్లకుండా జాతీయ రహదారి మీదుగా తిరిగి కాళహస్తి-తడ రోడ్డు గుండా రూటు మార్చి వెళ్తున్నాయి. ఈ రోడ్డులో వెళ్తే అటు ఆంధ్ర ఇటు తమిళనాడు చెక్‌పోస్టులు తప్పించుకొనే అవకాశం ఉండడంతో అన్ని లారీలు ఈ బాటనే

తొరవ 14వ పేజీలో



మహిళా సంక్షేమ శాఖామంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె చేత కేక్ కట్ చేయిస్తున్న ఉడతా వెంకట్రావ్ యాదవ్. ప్రక్కన చెంచలబాబు, రఘురామ్ ముదిరాజ్, బాలసుధాకర్ వున్నారు.

# లంచాలు మానని బుచ్చి పోలీసులు

కుక్కతోక వంకర తీయడం ఎంత కష్టమో బుచ్చి పోలీసులు లంచాలు తీసుకోవడం మాన్పించడం అంతే కష్టమనవచ్చు. బుచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ, ఏఎస్ఐతోపాటు ఐదుమంది హెడ్‌కానిస్టేబుళ్లు, 22 మంది కానిస్టేబుళ్లున్నారు. వీరిలో ఒక్కొక్కరిది ఒక్కో

**ఒకర్ని మించినవారు మరొకరు**

బాట. కొందరు కానిస్టేబుళ్లు ఆటోవాలాల దగ్గర దినసరి మాముళ్ల వసూలు చేసుకొంటుంటే, మరి కొందరు సింగిల్ నెంబర్లాట నిర్వాహకుల దగ్గర, ఇంకొందరు ప్రైవేటు బస్సుల వద్ద తమకు తోచిన రీతిలో వసూళ్లు చేసుకొంటుంటారు, కొందరు పోలీసులు వ్యభిచారులను తీసుకొని జొన్నవాడ, నరసింహకొండల్లో షికార్లు చేస్తుంటారు. సిబ్బందిని అదుపులో పెట్టాల్సిన ఎస్ఐ శ్రీనివాసరావు ఏ విషయాన్ని పట్టించుకోరు. ప్రమోషన్ కోసం

తొరవ 14వ పేజీలో

# క్షణ క్షణం... భయం భయం!

ఎప్పుడు స్లాబ్ వూడి పైన పడుతుందోనన్న భయాందోళనల నడుమ నాయుడుపేట మండలం పండ్లూరు పంచాయితీ పరిధిలోని వెంగమాంబాపురం గిరిజనులు క్షణక్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకీడుస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇళ్లు శిథిలమై కూలిపోయే స్థితిలో వున్నా, అధికారులెవ్వరు తమ గురించి పట్టించుకోకపోవడంతో నిరసన తెల్పుతున్నారు. మొదట విడత ఆదర్శ పంచాయితీగా తమ కాలనీని ఎంపిక చేసినా ఇంతవరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయలేదని గిరిజనులు వాపోతున్నారు. కూలీ నాలీ చేసుకొని జీవించే తాము దినదిన గండంతో శిథిలమైన ఇళ్లలోనే నివసించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంటి బిడ్డలతో కూలిపోయే స్థితిలో వున్న

**పాపం పండ్లూరు గిరిజనులు**

ఇళ్లలో ఉండలేక రాత్రి సమయంలో చెట్లక్రింద నిద్రించాల్సి వస్తున్నాదని చెప్తున్నారు. వర్షాకాలం వస్తే ఇక తమ బాధలు వర్ణనాతీతం అన్నారు. పక్కా ఇళ్లు మంజూరు చేయమని పలుమార్లు అధికారులను కోరినా ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని గోడు వెళ్లబోస్తున్నారు గిరిజనులు.

## వైద్య ఆరోగ్యశాఖలో కష్టజీవులు!

సహజంగా ప్రభుత్వ వుద్యోగమంటే పని చేసే వారి కన్నా సుఖపడే వారి సంఖ్య ఎక్కువ. దీనికి భిన్నంగా బుచ్చి ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే ఇద్దరు వుద్యోగులను చెప్పుకోవచ్చు. బుచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్‌రావు, వవ్వేరు ఆరోగ్య ఉపకేంద్రంలో ఎమ్పీహెచ్ఏ

తొరవ 14వ పేజీలో



మనపార్టీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరు జూబ్లీ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆ పార్టీ నాయకులు బాలకోటేశ్వరరావు, బివి.లక్ష్మి, సురేంద్రబాబు తదితరులు.



నెల్లూరు ఎం.వి.అగ్రహారంలో సుహానా సెలక్షన్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. ప్రక్కన ఆ షాపు అధినేత జకీర్.

# వేళాపాళాలేని విద్యుత్ కోత

వేళాపాళా లేకుండా విద్యుత్ కోత విధిస్తుండడంతో నగర, పట్టణాల్లోని ప్రజలతోపాటు గ్రామీణ ప్రాంతాలలోని వారు అల్లాడిపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఎప్పుడు కరెంటు తీసివేస్తారో తెలీక ప్రజలు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఎడాపెడా వాయిస్తున్న కరెంటు కోతతో ప్రజలు విసిగి పోతున్నారు. అర్ధరాత్రి సమయంలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో ప్రజల ఇబ్బందులు చెప్పనలవి కావడం లేదు. కరెంటు కోత ఒక వైపు, దోమల మోత మరోవైపు

**ఆత్మకూరులో కంటిమీద కునుకులేని జనం**

గ్రామాల్లోని ప్రజలను అష్టకష్టాలకు గురి చేస్తున్నాయి.

## విద్యార్థుల ఆగ్రహం

ఉచిత బస్సు పాసులు పొంది ప్రయాణిస్తున్న విద్యార్థుల పట్ల ఆర్టీసి సిబ్బంది అనుచితంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన ప్రజలు

తొరవ 14వ పేజీలో




నెల్లూరు ఒకటవ డివిజన్ ఓటరు కార్యక్రమంలో చిరంజీవి సేవా సమితి నాయకుడు కొట్టే వెంకటేశ్వర్లు, ఇతర అభిమానులు.

# సాగునీటి వనరుల మరమ్మత్తులేవీ?

వ్యవసాయ సీజన్, వర్షాకాలం ముంచుకొస్తున్నా చెరువులు, కాలువలు మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో కావలి డివిజన్ పరిధిలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరంలో వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న సాగునీటి వనరుల మరమ్మత్తులకు అంచనాలు రూపొందించి పనులు ప్రారంభిస్తున్నామని అధికారులు చెప్తున్నా, ఆచరణలో మాత్రం ఒక్క అడుగు ముందుకు పడడం లేదు. డివిజన్ పరిధిలోని 45 సాగునీటి వనరుల మరమ్మత్తులకు గాను పూర్తిస్థాయిలో 25 కోట్ల రూపాయలు అవసరమని అధికారులు అం

**కావలి డివిజన్ రైతుల ఆందోళన**

చనా రూపొందించారు. వీటిలో జలదంకి మండలంలోని రామవరప్పాడు చెరువుకు 28 లక్షలు, సాయిపేట చెరువుకు కోటిరూపాయలతో అభివృద్ధి పనులకు అనుమతి లభించింది. ఇంకా కొండేపి డ్రైన్, జనతాపేటలో వరద కాలువ నిర్మాణం, పంటకాలువ నిర్మాణం పనులకు అనుమతి లభించాల్సి వుంది. ఇవేగాక మరో 38 నీటిపారు

తొరవ 14వ పేజీలో

# గిరిజన సంక్షేమ శాఖలో ఇష్టారాజ్యం!

జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో అనధికారిక నియామకాలు జరుగుతున్నాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి, సిబ్బంది వద్ద వేలాది రూపాయలు మామూళ్లు తీసుకొని నియామక ఉత్తర్వులు అందజేస్తున్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో ఇటీవలకాలంలో మరింత అవినీతి, అక్రమాలు జోరందుకొన్నాయి. జిల్లాస్థాయి అధికారిని అడిగేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడు. గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏలో భాగమైనప్పటికీ స్వంత నిర్ణయాలు తీసుకుంటూ పై అధికారుల్ని ప్రక్క దారి పట్టిస్తున్నాడు. జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాలలో 12 వార్డెన్‌ల పోస్టులు ఖాళీలున్నాయి. 12 ఖాళీలుంటే ప్రభుత్వానికి కేవలం ఏడు పోస్టులనే ఖాళీలుగా చూపించడం జరిగింది. మిగిలిన ఐదు పోస్టులను ఎందువల్లనో అధికారి బహిర్గతం చేయలేదు. హాస్టల్స్ సర్వెంట్లుగా పనిచేస్తూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి వార్డెన్‌గా పదోన్నతి కల్పించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తుందంటూ ముందుగా అధికారి సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వార్డెన్‌గా పదోన్నతి పొందేందుకు ఒక్కొక్కరి నుంచి పదివేలకుపైగా మామూళ్లు తీసుకున్నట్లు సమాచారం. వార్డెన్లుగా పదోన్నతి లభిస్తుందన్న ఆశతో మామూళ్లు సమర్పించుకున్న వారికి చివరకు నిరాశే మిగిలింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి




నెల్లూరులోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం.

ఉత్తర్వులు రాకపోయినా గిరిజన సంక్షేమశాఖాధికారి మాత్రం "కేర్‌టేకర్" అనే ఉద్యోగాన్ని సృష్టించి ముగ్గురికి అనధికారికంగా ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో తడ హాస్టల్ వార్డెన్‌గా బిఇడి అర్హత వున్న వ్యక్తికి మాత్రం పదోన్నతి కల్పించారు. మిగిలిన కోట, అల్లూరు, రావూరు హాస్టల్స్‌కు "కేర్‌టేకర్"లను నియమించారు. గూడూరు హాస్టల్స్‌లో సర్వెంటుగా పనిచేస్తున్న వ్యక్తిని రావూరు హాస్టల్‌కు కేర్‌టేకర్‌గా నియమించారు. అయితే ఇతను మాత్రం ప్రతినెల జీతం గూడూరు హాస్టల్‌లోనే తీసుకుంటున్నాడు. కేర్‌టేకర్ అనే పోస్టు గిరిజన సంక్షేమశాఖలో లేదు. అలాంటి పోస్టుని సృష్టించి క్రిందిస్థాయి సిబ్బంది నుంచి మామూళ్లు దండుకొంటున్నాడు ఈ అధికారి. ఇంతవరకు బాగానే వుంది. కేర్‌టేకర్‌లుగా బాధ్యతలు చేపట్టిన వీరు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గిరిజన సంక్షేమశాఖ మంత్రి రెడ్యా నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. దీంతో విస్తుపోయిన మంత్రి జిల్లాలో "కేర్‌టేకర్"ల నియామకం జరిగిందా? అది ఎలా జరిగిందో వివరణ పంపాలని ఆదేశించారు.

దీంతో ఒక్కసారిగా నాలుక కరుచుకున్న అధికారులు అసలు కేర్‌టేకర్‌ల నియామకం జరగలేదంటూ గిరిజన సంక్షేమశాఖ మంత్రికి తప్పుడు నివేదిక పంపారు. ఒక ప్రక్క మూడు హాస్టల్స్‌లో కేర్‌టేకర్‌లను నియమించి కూడా నియమించలేదని బుకాయించడం గిరిజన సంక్షేమశాఖ అధికారికే చెల్లుతుంది. గిరిజన సంక్షేమశాఖ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాల్సిన ఐటిడిఏ పి.ఓ ఈ విషయంపై చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాడన్న విమర్శలు వున్నాయి. పి.ఓ మెతక వైఖరిని ఆసరా చేసుకున్న సంబంధిత అధికారి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడు. తన కార్యాలయాన్ని మొత్తం అవినీతి నిలయంగా మార్చేసాడు. గిరిజన సంక్షేమశాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి గతంలో కూడా పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. జిల్లాలో ఏ పని చేపట్టాలన్నా కొత్త నియమాలు జరగాలన్నా జిల్లా కలెక్టర్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. మరి ఇటు జిల్లా కలెక్టర్, అటు ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించిన గిరిజన సంక్షేమశాఖ అధికారిపై ఎటువంటి చర్యలు తీసుకొంటారో వేచి చూడాలి.

# మహిళా ప్రాంగణాలు ప్రైవేటు పరం!

**అన్ని వర్గాల వారిని ఆదుకొంటానని చెబుతున్న ప్రభుత్వం మహిళలకు చేదోడువాదోడుగా వున్న మహిళా ప్రాంగణాలను ఎందుకు మూయ తలపెట్టిందో?**

నెల్లూరు జిల్లాలోని మహిళా ప్రాంగణంను ప్రయివేటు పరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తుంది. మహిళా ప్రాంగణం ప్రయివేటు పరంచేస్తే ఇక్కడ పనిచేసే ఉద్యోగులు బయటకు వెళ్లాల్సి వుంటుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రాంగణాలలో పనిచేసే ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు మహిళా ప్రాంగణంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వున్న మహిళా ప్రాంగణాలను ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం అప్పగించనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గతంలో మాదిరిగా మౌనంగా వుండకుండా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఉద్యోగ సంఘాలు ప్రయత్నిస్తున్నాయి.

మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ యువతులకు వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు ప్రభుత్వం తనవంతు కృషి చేస్తుంది. అదే విధంగా ప్రాంగణంలో మహిళలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులను బయట మార్కెట్లో విక్రయించడం జరుగుతుంటుంది. మహిళలకు ఎంతో లబ్ధి చేకూర్చే మహిళా ప్రాంగణాలను ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తే ఇక్కడ శిక్షణపొందే మహిళలు పలు ఇబ్బందులకు గురికావాల్సి వుంటుందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేం




ద్రాల్లో వున్న మహిళా ప్రాంగణాలను ప్రయివేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ సంఘాల నాయకులు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి దీనికి సంబంధించి స్పష్టమైన హామీ రాలేదు. మహిళా ప్రాంగణాలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని, ఉద్యోగ సంఘాల నాయకులు చేసిన వినతిని కూడా పరిశీలించడం జరుగుతుందని మాత్రమే ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా ప్రాంగణాలు నడుస్తున్నాయి. ఈ ప్రాంగణాలలో పనిచేస్తున్న సిబ్బందికి మార్చి నెల నుంచి జీతాలు చెల్లించలేదు. ప్రభుత్వం జీతాలు చెల్లించకపోగా మరో ప్రక్క ప్రయివేటు పరం చేసేందుకు ప్రయత్నాలు చేయడం ఏమిటని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.

మహిళా ప్రాంగణాలను ప్రయివేటు పరం చేస్తే వున్న ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వస్తుందని ఉద్యోగులు ఆందోళన చెందుతుండగా మరో ప్రక్క స్వయం ఉపాధి పథకాలలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతులు, మహిళలకు కూడా నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. ఎందుకంటే మహిళా ప్రాంగణాలు ప్రయివేటు సంస్థల చేతుల్లోకి వెళ్లిన తర్వాత శిక్షణా కార్యక్రమాలు సైతం రద్దు చేసే అవకాశం వుంటుంది. మహిళలకు కొంతమేర బాసటగా నిలుస్తున్న మహిళా ప్రాంగణాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అరకొర నిధులు మాత్రమే విడుదలవుతున్నాయి. వీటిని ప్రయివేటు పరం చేస్తే ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అరకొర నిధులు కూడా చేతులు మారే అవకాశం వుంటుందని ఉద్యోగులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిబ్బందికి జీతాలు చెల్లించడంతోపాటు, మహిళా ప్రాంగణాలను ప్రయివేటు పరం చేసే ఆలోచన విరమించుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# నెల్లూరులో సోనియాగాంధీకి జన నీరాజనం!

కాంగ్రెస్ సర్వాధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతమయ్యింది. 17వ తేదీ మధ్యాహ్నం 11.40కు కస్తూరిదేవి హైస్కూల్‌లో హెలికాప్టర్ దిగిన ఆమె నేరుగా పోలీస్ పెరేడ్‌గ్రౌండ్స్‌కు వెళ్లి



నెల్లూరు బహిరంగసభలో ప్రసంగిస్తున్న సోనియాగాంధీ.

రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ ఆరోగ్యశ్రీని విస్తరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుంచి బులెట్ ప్రూఫ్ కారులో పొదలకూరురోడ్డు మీదుగా ఎసి స్టేడియంకు విచ్చేసి అశేష జనవాహినిని చూసి ఉత్సాహంగా సభలో మాట్లాడారు. ఎండ మండుతుండడంతో ఉపన్యాసాలు తగ్గించుకోమని వేదికపై వుండిన ముఖ్య నేతలను కోరారు. 1.50 ప్రాంతంలో ఎసి స్టేడియం నుంచి హెలిపాడ్ వద్దకు వెళ్లి కృష్ణపట్నానికి పయనమయ్యారు. అక్కడ ఓడరేవును తన చేతుల మీదుగా ప్రారంభించారు. జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేసి ఇక్కడే భోంచేసి ఒంగోలు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి మినహాయించి ఏ ఒక్క నేత సోనియాగాంధీతో కలసి వేగంగా నడవలేకపోయారు. సభావేదిక వద్ద ముఖ్యుల పరిచయం, జనంలో కలియతిరగడం ఆమె రెప్పపాటు కాలంలో పూర్తిచేసి అందరినీ ఆశ్చర్యపర్చారు.

## ఇందిరాభవన్ ఎఐసిసికి అప్పగింత

నెల్లూరు నగర నడిబొడ్డులో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కష్టపడి, ఇష్టపడి కట్టించిన ఇందిరాభవన్ తాలుకు పత్రాలను ఎసి స్టేడియంలో వేలాది మంది జనం సమక్షంలో సోనియాగాంధీకి జనార్దన్‌రెడ్డి అందించారు. ఇన్నాళ్లు సీనియర్ న్యాయవాది పి.వి.రమణారెడ్డి ఇందిరా భవన్ ట్రస్ట్ ద్వారా దీని బాగోగులు చూసేవారు. ఇక నుంచి ఆలిండియా కాంగ్రెస్ కమిటీనే దీని బరువు బాధ్యతలు మోయాలి. ప్రస్తుతం ఇందిరా భవన్ ఎంత తక్కువకు విలువకట్టినా 25 కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. దీన్ని రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా వుండగా స్వయంగా తన చేతుల మీదుగా ప్రారంభించారు.

## సోనియా ముందు తలవంచిన గ్రీష్ముడు

నెల్లూరు ఎసి స్టేడియంలో ఏర్పాటు చేసిన సభావేదికపై సోనియా గాంధీ ఎక్కేసరికి సమయం మధ్యాహ్నం ఒంటిగంట. 17వ తేదీ ఎండను వర్ణించను మాటలు చాలవు. అయినా జనం ఎండను పట్టించుకోలేదు. సోనియాగాంధీ కోసం భద్రతాపరమైన తనిఖీలన్నీ చేయించుకొని 11.30 నుంచి రెండు గంటల వరకు స్టేడియంను జనం వీడలేదు. ఒకరిద్దరు ముసలీ, ముతక స్పృహ తప్పినా మిగతా జనం ఎండనే పట్టించుకోకుండా సోనియాగాంధీని చూసి, ఆమె ఉపన్యాసం విని తన్మయులయ్యారు.

## జనంలోకి కాంగ్రెస్ అధినేత్రి

ఎసి స్టేడియంలో బహిరంగ సభ 1.50కు ముగిసింది. వేదిక దిగిన సోనియా ప్రక్కనే ఆపి వుండిన బుల్లెట్ ప్రూఫ్ కారు వద్దకు వెళ్లారు. మనసులో

> యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతమవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ఏమనుకున్నారో ఏమో వెనక్కి తిరిగి సభావేదిక ముందున్న జనం దగ్గరకు వడి వడి అడుగులతో వచ్చేసారు. ఒక్కసారి జనంలో సంభ్రమాశ్చర్యాలు, చిరునవ్వు చిందిస్తూ చేతిని ఇందిరా గాంధీలా ఊపుతూ ముందుకు సాగి బుల్లెట్ ప్రూఫ్ కారు ఎక్కేశారు. ముఖ్యమంత్రి ఒక్కరే సోనియాగాంధీ వెనుక ఆమె కారులో కూర్చున్నారు. డ్రైవర్, అంగరక్షకునితో కలిపితే సోనియా కారులో పయనించింది నలుగురే.

## తెలుగులో ప్రసంగం

సోనియాగాంధీ తన ఉపన్యాసాన్ని తెలుగులో మొదలు పెట్టడంతో జనంలో విపరీతమైన స్పందన వచ్చింది. అందరికీ నమస్కారం – మీరు బాగు



కృష్ణపట్నం పోర్టును ప్రారంభిస్తున్న సోనియాగాంధీ.

న్నారా? అని సోనియా సభికులను ఉద్దేశించి ప్రశ్నించారు. నెల్లూరు గొప్పతనాన్ని శ్లాఘించడంతోపాటు జిల్లా పేరు మార్పు విషయాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దేశంలోనే నెం.1 ప్రభుత్వమని ప్రశంసించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ధరలు రికార్డు స్థాయిలో పెరిగినా కేంద్ర ప్రభుత్వం కిరోసిన్, గ్యాస్ ధరలు పెంచని విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రెండు వేల జనాభా దాటిన ప్రతి గ్రామానికి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తుందన్నారు. అణు ఒప్పందం విషయమై కాంగ్రెస్ పార్టీ ఎవరిమాట వినాల్సిన అవసరమే లేదన్నారు. దేశ ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నామని తమను ఏ పార్టీకి విమ

తరువాయి 14వ పేజీలో







## పదవీ విరమణ శుభాకాంక్షలు



జె. సింహాచలం - ప్రభావతమ్మ

(వీఆర్‌ఓ, దామరమడుగు)

బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా.

గత రెండు దశాబ్దాలకుపైగా రెవిన్యూశాఖలో వివిధ హోదాలలో ప్రజలు, అధికారుల మన్ననలు పొంది 31-07-2008 న విలేజ్ రెవిన్యూ ఆఫీసరుగా (V.R.O) పదవీ విరమణ చేయుచున్న మా తండ్రి గారైన జయంతి సింహాచలం గారికి ఇవే మా శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలు ఆయురారోగ్యైశ్వర్యాలతో గడపాలని ఆశిస్తూ...



కుమారుడు - జె. లక్ష్మీనారాయణ Teacher, MSc., B.Ed.,

కోడలు - నాగలక్ష్మీ B.A., B.Ed.,

మనుమడు - లక్ష్మీ సాయి సందీప్



తృతీయ వర్ధంతి



కుటుంబ సభ్యులు



B.Tech., MBBS., BDS., MCA, MBA

ప్రఖ్యాతిగాంచిన మెడికల్, డెంటల్ కాలేజిల నందు అతి తక్కువ డొనేషన్స్‌తో అడ్మిషన్స్

CARE EDUCATIONAL CONSULTANCY Caring for you....always

92464 28028 92469 28028 92464 88688

VRC CENTRE, NELLORE

# నెల్లూరులో సాటిలేని మేటి కళ్యాణ మండపం సిపిఆర్!

నెల్లూరు నగరంలోని కళ్యాణ మండపాల్లో మణి మకుటం మాగుంట లేఅవుట్‌లోని చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం. నగరంలో నిర్మించిన ప్రప్రథమ సువిశాల, సుందర ఎసి కళ్యాణ మండపమిది. సిపిఆర్ కళ్యాణ మండపాన్ని కట్టాక నగరంలో ఎన్నో ఎసి కళ్యాణ మండపాలు కట్టారు. కాని ఇవన్నీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం తర్వాతే అని చెప్పుకోక తప్పదు. 1200మందికి పైగా ఆహూతులు ఏ వైపు కూర్చొన్నా పెళ్లి జరిగే తీరు చక్కగా కనిపించే అద్భుత వేదిక ఇక్కడుంది. భోజనాలు చేసేందుకు సువిశాల డైనింగ్ హాల్, ఓపెన్ డిన్నర్‌కు ప్రత్యేక స్థలం వున్నాయి. 500 కార్లు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకొనే సౌకర్యం ఈ కళ్యాణ మండపం ముందుంది. దేశ, విదేశాల్లో స్థిర పడ్డ నెల్లూరీయులు సిపిఆర్ కళ్యాణ మండపంలోనే తమ బిడ్డల పెళ్లిళ్లు జరగాలని కోరుకుంటున్నారంటే ఇది ఎంతటి శుభప్రదమైన కళ్యాణ మండపమో వివరించక్కర లేదనుకుంటాం.

ఈ అద్భుత కళ్యాణ మండపం నిర్మాత చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గతంలో మన జిల్లాలోనే వుండే కనిగిరి తాలూకా నల్లమడగల గ్రామంలో వెంకటరెడ్డి, నారాయణమ్మ పుణ్యదంపతులకు 1931 సంవత్సరంలో పుట్టారు. వీరిది వ్యవసాయ కుటుంబం. కష్టపడి ఒక స్థాయికి వచ్చిన పిచ్చిరెడ్డి 1949లో నెల్లూరులో కాలిడారు. తొలుత మల్లి ఖార్జున ఫైనాన్స్ పెట్టారు. ఆ తర్వాత ట్రంకురోడ్డులో శివప్రియ హోటల్ కట్టారు. పది మందికి ఉపాధి కల్పించి కులాసాగా జీవితం సాగిపోతున్నా అంతటితో వూరుకుండి పోలేదు. తన పేరు నెల్లూరులో కల కాలం నిలచి పోవాలని మదిలో మెదిలిన చిరు కోరికతోనే ఈ కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పిచ్చిరెడ్డి వినమ్రంగా చెబుతున్నారు. 500 జంటలు ఇప్పటికి తమ కళ్యాణ మండపంలో పెళ్లి చేసుకొని హాయిగా జీవిస్తున్నారని; ఈ విషయమై ఆలోచిస్తే మనసు పులకిస్తుందన్నారు. ఎసి కళ్యాణ మండపమైనా అందరికీ అందుబాటులో వుండడం వల్ల చెరుకుపల్లి కళ్యాణ మండపానికి భవిష్యత్తులోనూ తిరుగుండదు. నెల్లూరీయుల కీర్తిని చాటే విధంగా కట్టిన ఈ కళ్యాణ మండపంతో పిచ్చిరెడ్డి పేరు నగరంలో చిరస్థాయిగా నిలచి పోవడం ఖాయం.


7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణమండపం
7 వార్షికోత్సవం సందర్భంగా మండపం
అధినేతలు, గౌరవనీయులు, పూజనీయులు
శ్రీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డిగారికి
శ్రీ చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
నా హృదయపూర్వక శుభాకాంక్షలు
కె. కొండయ్య,
బ్యాండు సన్నాయిమేళం
9347115429

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
మాకు ఆత్మీయులు
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
సిపిఆర్ కళ్యాణ మండపం A/c
7వ వార్షికోత్సవం సందర్భంగా వారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
... అమరావతి కృష్ణారెడ్డి
అమరావతి ఫ్యామిలి రెస్టారెంట్ హోటల్ శివం ఇంటర్నేషనల్, ఆచారివీధి
నెల్లూరు -1, ఫోన్ : 2337733

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
7వ వార్షికోత్సవం సందర్భంగా
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ...
వారి కుటుంబ సభ్యులు... దామరమడుగు శ్రీనివాసులు
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన ఫ్లవర్ డెకరేటర్స్
Trade Mark P.S (D.S.N)
గౌరిశంకర్ ఫ్లవర్ డెకరేటర్స్
మూలాపేట, నెల్లూరు
ఫోన్ : 2329077,
సెల్ : 98856 63529



7వ వార్షికోత్సవ కృతజ్ఞతలు
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్
సిపిఆర్ గార్డెన్స్, మాగుంట లే-అవుట్, నెల్లూరు. ఫోన్ : 2340301

తేది 26-7-2001 ప్రారంభించిన నాటి నుండి మా కళ్యాణ మండపము నందు
మూడు ముళ్ళ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులు
"నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లాలని"
హృదయపూర్వకంగా శుభాశీస్సులు తెల్పుతూ...
వారి తల్లిదండ్రులకు మరియు మా శ్రేయోభిలాషులకు,
ఆప్తులకు, మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములతో
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
నెల్లూరు నుండి అమెరికా వరకు
ఎన్నో జంటలను కలిపిన
మా చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
7వ వార్షికోత్సవం సందర్భంగా
పిచ్చిరెడ్డిగారికి, పద్మనారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ... వారి కుటుంబ సభ్యులు...
రియాజ్ హైదరాబాద్ లైటింగ్ హౌస్ & హైరర్స్
సరస్వతి నగర్, నెల్లూరు. సెల్: 94402 76032, 93464 55212
ఎస్.కె. రియాజ్

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
7వ వార్షికోత్సవం సందర్భంగా
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ
నుత్తేటి నీలకంఠం ఫ్లవర్ డెకరేటర్స్
తలమంచి, కొడవలూరు మండలం, నెల్లూరుజిల్లా, సెల్ : 94407 78523

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
7వ వార్షికోత్సవం సందర్భంగా
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారు
సిద్ధ రమణారెడ్డి
సిద్ధ వెంకటరెడ్డి
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారు
శివప్రియ క్యాటరింగ్ & హాట్‌ఫుడ్స్
యడ్లవారివీధి, నెల్లూరు, సెల్ : 99491 39901, 90002 31155

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం
7వ వార్షికోత్సవం సందర్భంగా
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ...
ఎం. సుబ్బారెడ్డి
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారు
శివప్రియ ఫాస్ట్ ఫుడ్స్
నెల్లూరు.
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి గారు

Registered : RN 1156/57 No. PLG / NL / 9 - 8 / 06




# బ్రహ్మయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

Sponsored by Suseela Educational Society, Hyd.

నార్త్ రాజుపాలెం, కొడవలూరు మండలం, నెల్లూరు జిల్లా.

Approved by AICTE & Affiliated to JNTU Phone : 08622 - 215218, 255090

Email : bcenrp@rediffmail.com. & bcenrp@gmail.com


LIBRARY


EEE LAB




EDC LAB


COMPUTER LAB

SALIENT FEATURES

- Highly qualified, experienced and dedicated faculty.
- Excellent infrastructure and well equipped laboratories.
- 24 Hrs. Internet facility with different timings for Boy and Girls.
- English Language lab along with advanced communication and Career development programme.
- Well stocked library with more than 6000 volumes.
- Seperate Hostel Facility for Boys & Girls in the Campus.
- Just 12 kms from the heart of the Nellroe city and situated beside NH-5 towards Kavali.
- Bus transport facility available.

For Management (NRI) Seats Contact : 99891 81855, 99129 46756, 94403 66871

FEE CONCESSION FOR MERIT STUDENTS

EAMCET CODE : BCEN

Courses offered : ECE, CSE IT, EEE

Admissions open for 2008 - 2009


జి. బ్రహ్మయ్య ఛైర్మన్

Management with 10 yrs. of Academic Excellence / గోకులకృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సూళ్ళూరుపేట / నాగార్జున ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మిర్యాలగూడ

## "మీ పెట్టుబడికి అధిక రాబడి" సింహపురి ప్రిస్టేజ్ ద్వారానే సాధ్యం !

మా మొదటి వెంచర్ **"సింహపురి కౌంటీ"** ని ప్రారంభించిన కొద్ది రోజులలోనే మీ అనూహ్యమైన స్పందనతో విజయవంతం చేసిన సందర్భంగా కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తూ... నెల్లూరు ప్రజల అభిరుచికి అనుగుణంగా అధునాతన వసతులతో, కృష్ణపట్నం పోర్టు సిటీకి సమీపంలో మీ ముందుకు వస్తున్న మరో కానుక...

ముత్తుకూరు రోడ్డు, నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి ఎదురుగా, జగన్స్ ఫార్మసీ కాలేజ ప్రక్కన... మెగా వెంచర్



సింహపురి కౌంటీ బ్రోచర్‌ని విడుదల చేస్తున్న ప్రముఖ సినీనటి **కాజల్**

# Simhapuri PRESTIGE

A NEW BEGINNING.

ప్లాట్ల అమ్మకాలు ప్రారంభమైనవి.

త్వరపడండి ఇక ఆనందం మీ వెంటే !

Features & Amenities

- DTCP layout • Swimming pool • Clubhouse
- Size of plots - 33 ankanams • 120' approved external road • 33', 40' and 60' BT internal roads • Underground drainage • Underground electrical wiring • Overhead tank • Fencing • Walkways • Garden area
- Extensive children's play area • Multipurpose court • Gymnasium

ANU ESTATES

**ANU ESTATES & DEVELOPERS PVT. LTD.,**

B.O.: 16-3-511, Rammurthy Nagar, Mini By-pass Road, NELLORE.

H.O.: Road No. 12, Banjarahills, HYDERABAD.

Contact - Cell: 90004 54000, 98856 82299. Ph: 0861-6457666.


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.